## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230


# మన వార్త


ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA




హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ,సిద్దిపేట,కొత్తగూడెం,వరంగల్ గురువారం 24 అక్టోబర్ 2024 పేజీలు : 8 వెల : 2.00




























**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ,సిద్దిపేట,కొత్తగూడెం,వరంగల్ గురువారం 24 అక్టోబర్ 2024 పేజీలు : 8 వేల : 2.00






























విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ,సిద్దిపేట,కొత్తగూడెం,వరంగల్ గురువారం 24 అక్టోబర్ 2024 పేజీలు : 8 వేల : 2.00


## దీపావళి కానుకగా తెలంగాణ ప్రభుత్వ మరో పథకం



**మన వార్త** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో పథకం అమలుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీపావళి కనుకగా మహిళలకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పనుంది.మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందించే పథకం అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. ఈ పథకానికి సంబంధించిన విధి విధానాల రూపకల్పనపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో చర్చించినట్లు తెలుస్తుంది. దీనిపై త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ధాన్యంకొనుగోలుకు కొత్త పాలసీ ..
## బ్యాంక్?గ్యారంటీ ఇచ్చే మిల్లులకే ఛాన్స్




**మన వార్త** వానాకాలం వడ్ల కొనుగోళ్లకు ప్రభుత్వం లైన్ క్లియర్‌చేసింది. ధాన్యం కొనుగోళ్లపై సబ్‌కమిటీ రూపొందించిన గైడ్‌లైన్స్‌కు ఇటీవల కేబినెట్‌ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే. ఇందుకు తగ్గట్టుగా వానాకాలం సీజన్ వడ్ల కొనుగోలుకు సంబంధించి ప్రత్యేక పాలసీని ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది.దీని ప్రకారం.. గతంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఎగవేసిన డిఫాల్ట్‌మిల్లర్లకు ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం కేటాయించేది లేదని సర్కారు తేల్చి చెప్పింది. తద్వారా అక్రమాలకు పాల్పడే మిల్లర్లకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. గతంలో మాదిరి అవకతవకలకు తావులేకుండా వడ్ల కేటాయింపునకు ఈసారి కేటగిరీల వారీగా10 నుంచి 25శాతం బ్యాంక్? గ్యారెంటీ తప్పనిసరి చేసింది.ప్రతి మిల్లర్ బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాల్సిందే..మిల్లర్లకు ధాన్యం కేటాయించాలంటే కచ్చితంగా బ్యాం కు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సిందేనని పాలసీలో స్పష్టం చేసింది. మిల్లర్లను 4 కేటగిరీలుగా విభజించింది. ఇక డిఫాల్డ్ మిల్లర్స్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం కేటాయించేది లేదని సర్కారు తేల్చి చెప్పింది.మిల్లింగ్ చార్జీలు పెంపు..మిల్లింగ్ చార్జీలను క్వింటాల్‌కు రూ.110 నుంచి రూ.200కు పెంచాలనే మిల్లర్ల డిమాండ్‌పై సర్కారు సానుకూలంగా స్పందించింది. ప్రస్తుతం అన్ని రకాల వడ్లను మిల్లింగ్ చేయడానికి క్వింటాల్?కు రూ.10 ఉండగా.. దొడ్డురకం వడ్లకు క్వింటాల్ కు? రూ.30, సన్న రకం వడ్లకు క్వింటాల్?కు రూ.40కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది.అయితే, మిల్లర్ల డిమాండ్ మేరకు మిల్లింగ్ చార్జీలను పెంచుతూనే మరో పక్క ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయించిన గడువులోగా ఇచ్చిన సీఎంఆర్‌కు మాత్రమే పెంచిన మిల్లింగ్ చార్జీలు వర్తిస్తాయని చెప్పింది. సీఎంఆర్? జాప్యం చేస్తే పెంచిన చార్జీలు వర్తించవని గైడ్?లైన్స్‌లో స్పష్టం చేసింది.గోదాముల్లోని ధాన్యానికి జిల్లా మేనేజర్లదే బాధ్యత..రైతుల నుంచి కొనుగోలు చేసే వడ్లు మిల్లులతోపాటు రాష్ట్ర వేర్ హౌసింగ్ డిపార్ట్‌మెంట్ గోదాముల్లోనూ నిల్వ చేయాలని సర్కారు నిర్ణయించింది. ఇలా నిల్వ చేసే ధాన్యం పరిరక్షణ బాధ్యతను డిస్ట్రిక్ట్? అడిషనల్ కలెక్టర్, జిల్లా సివిల్? సప్లయ్స్? సంస్థ మేనేజర్(డీఎం)కు అప్పగించింది. వడ్లు పాడైనా, షార్టేజ్ వచ్చినా, నాణ్యత దెబ్బతిన్నా దీనంతటికీ పూర్తి బాధ్యత డీఎందేనని స్పష్టం చేసింది. గోదాముల్లో నిల్వ చేసిన వడ్లను బ్యాంక్? గ్యారెంటీ ఇచ్చిన లేదా సెక్యూరిటీ డిపాజిట్? చేసిన మిల్లులకు కేటాయించాలని నిర్ణయించింది.సన్న వడ్ల పంచాయితీ తేల్చేది ఏఈవోలే..ధాన్యం కొనుగోలు సెంటర్లలో సన్నరకం వడ్ల గుర్తింపు, ఇతర ఏ సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించే బాధ్య తలను ఏఈవోలకు సర్కారు అప్పగించింది. సన్నవడ్లపై ఏమైనా అభ్యంతరాలున్నా మిల్లర్లు ఆన్‌లైన్ ద్వారా 48 గంటల్లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నది. ఆ తర్వా త 24 గంటల్లో ఏఈవోలు మిల్లర్లు లేవనెత్తిన సమస్యను పరిష్కరిస్తారని గైడ్?లైన్స్?లో స్పష్టం చేసింది..సన్న ధాన్యం ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రతి మిల్లుకు ఒక ఏఈవోను కేటాయించింది. ఏఈవో నిర్ణయంపై మిల్లర్ల అభ్యంతరాలను పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో రెండు కమిటీలను ఏర్పాటు చేసింది. ఆర్డీవో లెవల్?లో? ఏడీఏ, డిప్యూటీ ఎమ్మార్వోలు , జిల్లా లెవల్?లో డీఏవో, డీఎస్?వోలు సన్నధాన్యం గుర్తింపుపై వచ్చే సమస్యలను పరిష్కరిస్తారని తెలిపింది.

## దీపావళి గిఫ్ట్..
### ఆరు రాష్ట్రాల్లో భారీగా తగ్గిన పెట్రోల్?, డీజిల్ ధరలు




**మన వార్త** దీపావళి సందర్భంగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు శుభవార్త చెప్పాయి. పెట్రోల్ పంప్ డీలర్స్?కు చెల్లించే డీలర్ కమీషన్?ను పెంచుతున్నట్లు ప్రకటించాయి.ఇవాల్టి (అక్టోబర్ 30, 2024) నుంచే ఈ పెంచిన డీలర్ కమీషన్ అమల్లోకి రానుంది. ఈ విషయాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఈ ప్రభావంతో దేశంలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గనున్నాయి.


## అత్తింటి వేధింపులతో వివాహిత సూసైడ్




**మన వార్త** అత్తింటి వేధింపులతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగింది.పోలీసులు, బాధిత కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. చందుర్తి మండలం నర్సింగాపూర్ కి చెందిన ఆరేళ్ల శంకర్, అపర్ణ(27) దంపతులకు బాబు(7), కూతురు(2) ఉన్నారు.పెండ్లి సమయంలో అపర్ణ పుట్టింటివాళ్లు రూ. రెండు లక్షల కట్నం పాటు బైక్ ఇస్తామని ఒప్పుకున్నారు. అయితే.. ఆర్థిక పరిస్థితులు బాగోలేక బైక్ ను కొనివ్వలేకపోయారు. వీరి కాపురం కొంతకాలం సజావుగానే సాగింది. అత్తింటి వేధింపులు ఎక్కువ అవడంతో ఆరునెలల కింద అపర్ణ పుట్టింటివాళు పెద్ద మనుషులతో పంచాయితీ పెట్టగా పద్ధతి మార్చుకుంటానని శంకర్ ఒప్పుకున్నాడు.కాగా.. అతనిలో మార్పురాకపోగా భార్యను శారీరకంగా వేధించడమే కాకుండా, మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తుండడంతో భరించలేక మంగళవారం ఇంట్లో పురుగుల మందు తాగింది. కుటుంబసభ్యులు వెంటనే వేములవాడలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉ ందని ఎల్లారెడ్డిపేట ఆస్పత్రికి తీసుకెళ్లాలని డాక్టర్లు సూచించారు. అక్కడ డాక్టర్లు పరీక్షించి.. అప్పటికే అపర్ణ మృతి చెందినట్టు చెప్పారు. డెడ్ బాడీని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తల్లి పోశవ్వ ఫిర్యాదు మేరకు భర్త శంకర్ తో పాటు అత్త లచ్చవ్వ, మామ రాజయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చందుర్తి ఏఎస్ఐ బాబు తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలంగాణలో మూడు రోజులు వర్షాలు




తెలంగాణలో రాగల మూడు రో జులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతా వరణ కేంద్రం పేర్కొంది. అక్టోబర్ 30న ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువ నగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కా జగిరి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.అలాగే, అక్టోబర్ 31, నవంబర్ 1 శుక్రవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుపడే అవకాశాలున్నాయని వివరించింది.

## పర్యావరణాన్ని కాపాడాలని ఆదివాసి నాయుకులు తంబల్ల రవి డిమాండ్



**-అక్రమ కలప దందా ముఠాల పై చర్యలు తీసుకోవాలనీ దమ్మపేట ఫారెస్ట్ రేంజర్ కి వినతి పత్రం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర-కోరా అనుమతులుతో పక్క రాష్ట్రాలకు తరలి వెళుతున్న కలపను అరికట్టాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా మారు మూల గ్రామాల నుంచి కొన్ని వందల టన్నుల కలప ట్రాక్టర్,లారీలలో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నటువంటి కలప దందా ముఠాలను అరికట్టాలి, పర్యావరణాన్ని కాపాడాలి,ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు తులమో, పలమో ఆశ చూపి అర కొర అనుమతులతో జీడి కలపతో పాటు ఇతర కలపను కూడా పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు, భవిష్యత్తులో వృక్షాలు అంతరించి పోయే అవకాశం ఉన్నది కావున పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా ఈ కలప దందా ముఠాలను అరికట్టాలని,ఎవరైతే కలప తరలింపు చర్యలకు పాల్పడుతున్నారో వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి నాయకులు తంబల్ల రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయుకులు తంబళ్ల రవి,కారం నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

## అందరూ సమానమే ఏ కులమైన...



**ఇల్లంతకుంట అక్టోబర్: 30(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు పసుల బాలరాజు మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవం అనగా భూమిపై నివసించే ప్రజలందరూ సమాన హక్కు కలిగి ఉండాలని కుల మతాల తావు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఏ మతమైనా ఏ కులమైనా మనమందరం ఒకటేనని చెప్పారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సెక్రెటరీ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నరు.

## నిరుపేదలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్‌లి



**అక్టోబర్ 30.మనవార్త ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిమండల గట్టిపలపల్లి గ్రామం దుబ్బా చంద్రయ్య తండ్రి పేరు జంగయ్య ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ హి ద్వారా ఇండ్ల స్లాబ్ కు సిమెంట్ నిర్మాణంలో భాగంగా సిమెంట్ ఇప్పించడం జరిగిందిలిఈ రోజు నిరుపేద కుటుంబాలకు లి ఇంటి నిర్మాణం కోసం మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు తన ట్రస్టు ద్వారా స్సిమెంట్, ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారులి ఈ కార్యక్రమంలోమాజీ మండల్ కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ మాజీ 11వ వార్డ్ నెంబర్ ఎదుల మహేష్ ముకురాల అశోక్ గౌడ్,రహమత్ దుబ్బా శివ రాజు తదితరులు పాల్గొన్నారు

## ధర్మసమాజ్ పార్టీని ఆదరించాలి...




**-ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాళ్ల నరేష్...**

**శంకరపట్నం,అక్టోబర్ 30(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని స్థాపించడం కోసం ఆవిర్భవించిన ధర్మసమాజ్ పార్టీని ఆదరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాళ్ల నరేష్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,మాన్యవార్ కాన్షిరాం మూల ఆశయాలు కొనసాగించడానికి పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. వచ్చే నెల 03 నుండి హైదరాబాద్ లో నిర్వహించే ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళన కరపత్రాలను శంకరపట్నం మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారు ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు అభిమానులు మహ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నారం బాబు, గాజుల రవి, శంకరపట్నం మండల అధ్యక్షులు యమునూరి ప్రశాంత్, జిల్లాల సురేష్, మాతంగి అనిల్, నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పునరావాసం కల్పించి నిర్మాణాలు చేపట్టాలి



**-రాంచందర్ సీపీఎం జిల్లా కార్యదర్శి**

**జహీరాబాద్, అక్టోబర్ 30 (మన వార్త):** 2013 భూ సేకరణ చట్టం ప్రకారం కూలీలకు పునరావాసం కల్పించిన తర్వాతనే పరిశ్రమల నిర్మాణాలు చేపట్టాలని సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బి రాంచందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం జహీరాబాద్ ఆర్డిఓ, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి, అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రాంచందర్ మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కూలీలందరికీ నిమ్జ్ పరిధిలో పునరావాసం కల్పించాలని చట్టం పేర్కొందని అన్నారు. కూలీలకు న్యాయం చేయాలని గత ప్రభుత్వానికి, పలు దఫాలుగా, అధికార యంత్రాంగానికి కోరామని, రాష్ట్ర హై కోర్టులో కేసులు కూడా వేశామన్నారు. ఫలితంగా కూలీలకు పునరావాసం కల్పించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చిందని, అప్పటి ప్రభుత్వం కూడా కూలీలకు పునరావాసం ఇవ్వడానికి కోర్టులో అంగీకరించిందని అన్నారు. ప్రస్తుతం పరిశ్రమల నిర్మాణానికి చురుకుగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, కోర్టు ఆదేశాల ప్రకారం ముందు కూలీలకు పునరావాసం కల్పించిన, తర్వాతనే పరిశ్రమలను ఏర్పాటు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలీలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని, దరఖాస్తులను పరిశీలించి న్యాయం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో ఎం శంకర్, మనోహర్, జయమ్మ, బాలప్ప, నర్సమ్మ, బర్దిపూర్, ఎల్గొయి గ్రామాల కూలీలు పాల్గొన్నారు.

## 43వ తెలంగాణ జూనియర్ అంతర్ జిల్లా ఖో ఖో విజేతలకు బహుమతులు ప్రధానం



**-సియం కప్ నెల రోజుల పాటు క్రీడా ఉత్సవాలు , క్రీడాకారుల ట్యాలెంట్ గుర్తించడానికి ఇదే మంచి తరుణం**

**-తెలంగాణ రాష్ట్రం లో ఖోఖో ఒక ప్రధానమైన క్రీడా**

**మహబూబ్ నగర్. అక్టోబర్ 30. (మన వార్త ప్రతినిధి ) :**

క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని క్రీడా మైదానంలో జరిగిన 43వ తెలంగాణ జూనియర్ అంతర్ జిల్లా ఖోఖో పోటీలు ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, గత మూడు రోజులుగా జరుగుతున్న 43వ తెలంగాణ జూనియర్ అంతర్ జిల్లా ఖోఖో పోటీలు వల్ల ఎంతో మంది క్రీడాకారులు వారి క్రీడా స్ఫూర్తి ని చాటారని ఆయన చెప్పారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా మహబూబ్ నగర్ ఖోఖో అసోసియేషన్ ఈ పోటీలను నిర్వహించిందని వారిని అభినందిస్తున్నానని అన్నారు. రానున్న సియం కప్ కోసం ఉత్తమ శిక్షణ ఇప్పించాలని కోచ్ లను ఆయన కోరారు . అనంతరం ఖోఖో లో గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, ఖోఖో రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి, జిల్లా ఖోఖో సంఘం సభ్యులు విలియం, కురుమూర్తి, శ్రీనివాస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## ఒక స్వప్నం ఫలించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**-వచ్చే విద్యాసంవత్సరం తరగతులు ప్రారంభం అవుతాయి**

**మహబూబ్ నగర్. అక్టోబర్ 30 (మన వార్తా ప్రతినిధి) :**

పాలమూరు యూనివర్సిటీ లోని ఇంజనీరింగ్ కళాశాల లో మన మహబూబ్ నగర్ విద్యార్థులకు అధిక సంఖ్యలో సీట్లు రావాలి. అభినందన సభకు వేలాది గా తరలివచ్చిన విద్యార్థులు ఒక స్వప్నం ఫలించిన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు యూనివర్సిటీ కి ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించినందుకు పాలమూరు యునివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలమూరు యూనివర్సిటీ కి నాకు తల్లి బిడ్డకు ఉన్న పేగు బంధం అని, 2012 లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న వేళ నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్న పాలమూరు యూనివర్సిటీ కి నిధులు మంజూరు విషయంలో నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ని యూనివర్సిటీ కి రప్పించే ప్రయత్నం లో ఇక్కడ ఉన్న విద్యార్థులు, యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి కూలంకుషంగా చర్చించి సంవత్సరంలో 364 రోజులు ఉద్యమం చెద్దాం కానీ, ఒక్క రోజు ఉద్యమం ఆపి ముఖ్యమంత్రి కి సహకరిస్తే, మన యునివర్సిటీ కి నిధులు మంజూరు చేసుకొనే అవకాశం ఉంటుంది అని ఒప్పించి, ముఖ్యమంత్రి సభలో ఎలాంటి అలజడి చేరకుండా చాలా క్రమశిక్షణతో నాటి సభను విజయవంతం చేయడం జరిగింది. ఆరోజు ఎంతో విలువైన 18 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి విడుదల చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జిఎన్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మారే పల్లి సురేందర్ రెడ్డి, రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, పురపాలక కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాలమూరు యూనివర్సిటీ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఎన్యుమరేటర్లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణాకార్యక్రమం నిర్వహణ



**ఇల్లంతకుంట అక్టోబర్: 30(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణాకార్యక్రమం ఎన్యుమరేటర్లకు నిర్వహించడం జరిగింది. ఇట్టికార్యక్రమానికి మండల నోడల్ ఆఫీసర్ రామకృష్ణ జిల్లా కో అపరేటివ్ అధికారి సందర్శించి ఎన్యుమరేటర్లు అందరు ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు .కార్యక్రమంలో తహసీల్దార్. ఫరూక్ ఎంపీడీఓ. శశికళ ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ మాస్టర్ ట్రెయినర్స్ సందీప్ రెడ్డి, జగన్మోహన్ ,సదానందం ,రాజు ,అనిల్ కుమార్ మరియు ఎన్యుమరేటర్ లు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి..



**వేములవాడ, అక్టోబర్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ పట్టణంలో మరణించిన రాజన్న ఆలయ ఉద్యోగి కొండెం శ్రీనివాస్ రెడ్డి తల్లి ,కొండెం పద్మమ, వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి , వెంకట్ రెడ్డి ,విజయ్ యాదవ్ తదితరులు.

## భీంపల్లి లో రైతు అవగాహనా సదస్సు...

**కమలాపూర్ అక్టోబర్ 30(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

కమలాపూర్ మండల పరిధిలోని భీంపల్లీ గ్రామంలో అజీత్ సీడ్స్ వారు రైతులకి అవగాహన సదస్సు నిర్వహించారు, ఇందులో భాగంగా ఆజీత్ సీడ్ కంపనీ యొక్క వరి రకం సన్నారకం పండించిన భీంపల్లి గ్రామానికి చెందిన అకినపెల్లి తిరుపతి పంట పొలం సందర్శించి, ఆ వడ్లు తినడానికి బాగుంటాయి మరియు తెగులు, చిడపిడలను తట్టుకొని ఎక్కువ దిగుబడి వస్తుంది అని కంపనీ యొక్క ప్రతినిధి డిస్ట్రిక్ట్ మేనేజర్ పైస రాజేష్ తెలిపారు, ఈ కార్యక్రమం లో పలు గ్రామాల రైతులు మరియు డీలర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు

## బి సి లకు అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు



**హన్మకొండ అక్టోబర్ 30(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**ఇడబ్లుఎస్, జి ఓ 29 రద్దు చేసి, కుల జనగణనపై స్పష్టత కోరుతూ హన్మకొండలో నిరసన దీక్షలో సంఘాల నాయకులు. తర తరాలుగా అణచి వేయబడుతున్న బి సి సమాజాన్ని మరింత అణచి వేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కుట్రలు చేస్తున్నారని, ఆ కుట్రలో భాగమే ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇడబ్లుఎస్ కు మద్దతు చేకూరే విధంగానే తెలంగాణ ప్రభుత్వం జి ఓ 29 ను తీసుకొచ్చిందని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. జి ఓ నెం. 29 రద్దు, ఇడబ్లుఎస్ రద్దు, కుల జనగణన విధి విధానాలపై స్పష్టత కోరుతూ హన్మకొండ జిల్లా కేంద్రం జయశంకర్ పార్కు ధర్నా చౌక్ వద్ద ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. బి సి ల సమస్య దేశ వ్యాప్త సమస్య అని, ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో 60 శాతం జనాభా కలిగిన బి సి లు రాజకీయ అవకాశాలు లేక, రాజ్యాంగ పరమైన అవకాశాలు ఎంతో నష్టపోతున్నారని, స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా బి సి కుల జనగణన జరపకుండా దేశాన్ని ఏలిన అన్ని పార్టీలు ద్రోహం చేస్తున్నారని అన్నారు. ఇడబ్లుఎస్, మహిళా బిల్లు, రైతు చట్టాల ద్వారా బిజెపి బి సి లకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అయినా బి సి లకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం దుర్మార్గమని అన్నారు. మహిళా బిల్లులో బి సి కోటాకై, చట్ట సభల్లో బి.సి వాటాకై జరిగే పోరాటంలో బి సి మహిళలు పెద్ద ఎత్తున కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. కొండి కృష్ణ గౌడ్, రాసూరి రాజేష్, పెద్దోజు వెంకటచారి తదితరులు పాల్గొనగా విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, ఉద్యోగ సంఘాల నాయకుడు ధారం జనార్ధన్ బహుజన మహనీయులు మహాత్మా జ్యోతి రావుపూలే, సావిత్రి బాయి పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బి.పి మండల్ చిత్రాలకు, దీక్ష దారులకు పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించగా జాతీయ బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసారు.

# సమగ్ర కుటుంబసర్వే శిక్షణ...



**హసనవర్తి అక్టోబర్ 30(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్)**: హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రవీణ్యా ఆదేశాల మేరకు సమగ్రఇంటింటి కుటుంబసర్వే పై ఎన్యుమెరేటర్స్ మరియు సూపర్వైజర్స్ కు శిక్షణా కార్యక్రమము నిర్వహించిన మండల అధికారి ప్రవీణ్ కుమార్ ఇట్టి పలు అంశాలు సూచనలు తెలియజేసారు ఈ కార్యక్రమములో ఏపీఎం ఐకేపీ మరియు ఏఈ పీఆర్ తదితర అధికారులు పాల్గొన్నారు

## అత్యాచారం చేసిన నిందితుడిని జైలుకు తరలించిన కోర్టు



**జహీరాబాద్, అక్టోబర్ 30 (మన వార్త)**: మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన యువకుడిపై కేసు నమోదు చేసి, జైలుకు తరలించినట్లు జహీరాబాద్ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జక్కుల హనుమంతు పత్రికా ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ మండలం, జీవంగి గ్రామానికి చెందిన వినీల్ అలియాస్ కొనిగేరి వినీల్ కుమార్ (19) తండ్రి కీ.శే. చంద్రప్ప అనే యువకుడు, న్యాల్కల్ మండలానికి చెందిన 15 సంవత్సరాల మైనర్ బాలిక పై అత్యాచారం చేశాడు. నేరం రుజువు కావడంతో అత్యాచారం మరియు ఫోక్స్ కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని బుధవారం అరెస్ట్ చేసి జహీరాబాద్ న్యాయస్థానం ముందు హాజరు పరుచగా, కోర్టు నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించిందని, నేరస్తుడిని కంది జైలుకు పంపించినట్లు సిఐ పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఇల్లంతకుంట అక్టోబర్: 30(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
నూతన ఎ.ఏం.సి డైరెక్టర్ ను సన్మానం చేసిన రైతులు, హమాలీ సంఘం కార్మికులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వెల్జీపూర్, ఓగులాపూర్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ డైరెక్టర్ నాయిని నవీన్ కుమార్, ఎ.ఏం.సి డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ కలిసి బుధవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనతరం నూతన ఎ.ఏం.సి డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ ను రైతులు, హమాలీ సంఘం కార్మికులు సన్మానించారు.రైతులు, హమాలీ సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో



**హన్మకొండ అక్టోబర్ 30(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్ )**: హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ను హనుమకొండ ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ రమేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ ప్రావీణ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డీవో మొక్కను అందజేశారు అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని ఆర్డీవో రాథోడ్ రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకుముందు హనుమకొండలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో గా రాథోడ్ రమేష్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో కు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ విజ్ఞప్తి మేరకు ధరలు పెంచలేదని సంబరాలు



జహీరాబాద్, అక్టోబర్ 30 (మన వార్త): తమ పార్టీ విజ్ఞప్తి మేరకే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్తు చార్జీలు పెంచలేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదన చారి లు ముందస్తుగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటి బోర్డుకు విద్యుత్తు చార్జీలు పెంచవద్దని విన్నవించారని సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. విద్యుత్తు చార్జీల ఉపసంహరణ విజయోత్సవ సంభరాలను మాజీ మంత్రి హరీష్ రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ల సూచనల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్కల్, మొగుడం పల్లి, కోహీర్ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, రవీందర్, సంజీవ్ రెడ్డి, నర్సింలు, నాయకులు మచెందర్, నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, యాకూబ్, నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూమిలో కొండ చిలువ...

**వీణవంక, అక్టోబర్ 30 (మన వార్త ప్రతినిధి) :** వీణవంక మండల కేంద్రంలో వ్యవసాయ భూమిలో కొండ చిలువ రావడంతో రైతులు ఒక్కసారి భయాందోళనకు గురయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే రోజు వారి పనులపై వరి కోతకు వెళ్లిన రైతులకు చేనులో కదులుతున్న శబ్దం, కదలికలు చూసి అప్రమత్తమయ్యారు. వెంటనే చుట్టూ పక్కల తోటి రైతులను పిలిచి ఆ ప్రదేశంలో చూడగా చేనులో నుండి మెల్లగా కొండ చిలువ బయటకు వచ్చింది. అది గమనించిన రైతులు వెంటనే స్నేక్ సొసైటీ అధికారులకు సమాచారం అందించారు. హుటాహుటిన వచ్చిన అధికారులు కొండ చిలువ పట్టి తీసుకెళ్ళారు. సంఘటన స్థలానికి వచ్చిన వ్యవసాయ అధికారి పొలం పనుల్లో రైతులు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వారికి సూచించారు. ఏది ఏమైనప్పటికీ రైతులు పంట పొలాల్లో వెళ్ళేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించాలని మేధావి వర్గాలు తెలిపారు.

# గుంటల మయంగా ముస్తాబ్ నగర్ బాలాజీ నగర్ వెంచర్కు పోయే దారి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30( మనవార్త ప్రతినిధి)**
సుజాతనగర్ మండల కేద్రానికి కూత వేటు దూరంలో ఉన్నటువంటి ముస్తఫా నగర్ బాలాజీ నగర్ వెంచర్ పక్కనుండి వెళ్ళే దారి గుంటలు మాయంగా ఉండి నిత్యం వందల సంఖ్యలో వెళ్ళే వాహన దారులు పాద చారులు అనేక ఇబ్బందులు ఎదురుకొంటున్నారు వెంటనే అధికారులు స్పందించి రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తున్నారు నేషనల్ హైవే కీ 500మీటర్ లో మా పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఏమిటీ అని ప్రజలు ఆవేశం వ్యక్త పరుస్తున్నారు మహిళలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని ఎలక్షన్ టైంలోనే గుర్తుకు వస్తామని అది చేస్తాం ఇది చేస్తాం అని మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారు అని తీవ్రంగా వాపోతున్నారు గత పాలకులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోలేదు ఇపుడు ఉన్న పాలకులైన స్పందించి రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తున్నారు ఇ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి వీర్ల రమేష్ ఎండి యాకుబ్ పాషా ఎస్.కెబాజీ బాబా మొహమ్మద్ రఫీ సన్నాయి ఖాసీం ఎస్ డి ఖలీల్ పాషా (మదీనా ) ఎండి బోలె చింతలపూడి కిషోర్ స్థానిక మహిళలు పాల్గొన్నారు

## బద్దం ఎల్లారెడ్డి భవన్లో పాత్రికేయుల సమావేశం లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30 మన వార్తా ప్రతినిధి**
బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కూనంనేని హాట్ కామెంట్స్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్.బిజెపి. ట్రాప్ లో పడొద్దు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేనిరైతు రుణమాఫీ 100% చేయాల్సిందే సంక్షేమ పథకాలపై స్పష్టత నివ్వండి ప్రభుత్వాన్ని కూల్చేందుకే బిఆర్ఎస్ బిజెపి కుట్ర హైడ్రా పేదవాడికి శాపంగా మారకూడదుగత ప్రభుత్వం చేసిన అప్పుల వల్లే రాష్ట్రానికి లోటు బడ్జెట్ రేషన్ కార్డులు పింఛన్లు రైతు భరోసా పై దృష్టి సారించాలి అని కూనంనేని సూచనవందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26న 100 ఏట అడిగిడుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## నవంబర్ 2న బీసీ కమిషన్ బృందం పర్యటనకు ఏర్పాట్లను సిద్ధం చేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**
**హన్మకొండ అక్టోబర్ 30(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** నవంబర్ 2వ తేదీన బీసీ కమిషన్ బృందం రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎన్ఐసీ హాల్ లో బీసీ కమిషన్ బృందం రాక నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్ , తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి హాజరవుతు న్నారని తెలిపారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు బీసీ కమిషన్ బృందం రానుందని పేర్కొన్నారు. ఇందుకు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అధికారులు సమన్వయంతో సమావేశం సాగేందుకు కృషి చేయాలన్నారు. ఉమ్మడి జిల్లా నుండి ప్రజా ప్రతినిధులు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు రానున్నారని అందుకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో సమన్వయంతో ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.

## ఉపాధ్యాయులతోనే సమగ్ర ఇంటింటి కుల గణన మంత్రి భట్టి కీలక వ్యాఖ్యలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30 ( మన వార్తా ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కులగణనను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం భావించిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలు విధాలుగా సమీక్షలు నిర్వహించింది ప్రభుత్వం.సమగ్ర ఇంటింటి సర్వే పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరుస రివ్యూలు చేస్తున్నారు. తాజాగా ఆయన కలెక్టర్లు, జిల్లాల పర్యటనలో ఉన్న మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి వివరాలను సేకరించడం పై దిశా నిర్దేశం చేశారు.ముఖ్యంగా నవంబర్ 06 నుంచి ప్రారంభమయ్యే కులగణన కోసం పాఠశాల సమయం ముగిసిన తరువాత ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. స్కూల్ ముగిసిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు రోజు 5 నుంచి 7 ఇళ్లలో వివరాలను సేకరించాలన్నారు. ఇందులో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు మంచి వేతనం ఇస్తామని చెప్పారు. ప్రజలను అడగాల్సిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా సూపర్ వైజర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించి ఆచరణాత్మక ఇబ్బందులపై చర్చించి తగిన సూచనలు చేయాలన్నారు.

## పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి పండుగ చేసిన రాజు గౌడ్ కాంపెల్లి కనకేష్ పటేల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 18500 కోట్ల రూపాయల భారాన్ని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున ఈ ఆర్ సి ఎదుట ప్రజల గొంతుకను వినిపించి విద్యుత్ చార్జీల పెంపును నిలుపుదల చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు, భద్రాద్రి జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ల పిలుపుమేరకు పాల్వంచ పట్టణ పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ల ఆధ్వర్యంలో పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్ నందు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ కుటిల ప్రయత్నాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం విఫలం చేసి విజయం సాధించిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంచి పండుగ చేసుకున్నారు. ఈ సందర్భంగా మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్ లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో నిత్యం కరెంటు కోతలతో సతమతమైన తెలంగాణ ప్రాంతాన్ని కెసిఆర్ గారి సారధ్యంలో తెలంగాణ తెచ్చుకున్న తర్వాత 2014 నుండి 2023 వరకు బిఆర్ఎస్ పార్టీ పరిపాలించిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో తెలంగాణలో నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసి, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తును అందజేసి ఏ రోజు కూడా విద్యుత్ చార్జీలను పెంచలేదని, పది నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను అమలు చేయడం మరిచి తెలంగాణ రాష్ట్ర ప్రజలపై 18500 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారం మోపాలని చూడటంతో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రజల తరపున కల్వకుంట్ల తారక రామారావు, జగదీశ్ రెడ్డి మధుసూదనా చారి తదితరులు ఇ ఆర్ సి ఎదుట హాజరై ప్రజల గొంతుక వినిపించి విద్యుత్ చార్జీలు పెంచవద్దని తమ వాదనను తెలపడంతో ఈ ఆర్ సి విద్యుత్ చార్జీల పెంపుదలను నిలిపి వేసిందని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై ఇటువంటి పన్నుల భారాన్ని మోపకుండా వారు అధికారంలోకి రావడానికి ఇచ్చినటువంటి 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేరు సింధు తపస్వి, కొత్తచెరువు హర్షవర్ధన్, సంగ్లోత్ రంజిత్, మారుమూల కిరణ్, పూజాల ప్రసాద్, కాలేరు అఖిల్ మహర్షి, తోటలోహిత్ సాయి, ముత్తినేని గోకుల్, గండికోట సురేష్, ఆలీ, సాయి కిరణ్, భరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేపై అవగాహన..



**జమ్మికుంట, అక్టోబర్ 30( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే సమగ్ర కుటుంబ సర్వేపై మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయ అధికారులు, పంచాయతి కార్యదర్శులు, అర్పిలు, అంగన్వాడి టీచర్లు, మున్సిపల్ అధికారులు పలువురికి సమగ్ర కుటుంబ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కిరణ్ ప్రకాష్, మునిసిపల్ స్పెషల్ అధికారి ఈ డి ఎస్సి కార్పొరేషన్, తహసీల్దార్ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ లు మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు ఎటువంటి దుష్ప్రచారాలు ప్రబలకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఫోమ్స్ అధికారులకు అందజేస్తారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి ఫోర్స్ లేకుండా, తప్పిదాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ అబ్దుల్ భారీ, పి ఆర్ శ్రీనివాస్, ఏ కరుణాకర్ రెడ్డి, మునిసిపల్ ఏ ఈ నరేష్, శ్రీధర్ టీపీఓ, మేనేజర్ జీ రాజిరెడ్డి, వాణి, భాస్కర్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుల మతాలకు తావు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలి

**–పౌర హక్కుల దినోత్సవంలో డిప్యూటీ తహసిల్దార్ :మల్లేశం**




**శంకరపట్నం,అక్టోబర్ 30(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కుల మతాలకు తావు లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని, ఏ కులమైనా ఏ మతమైనా మనమందరం సమానమేనని డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం అన్నారు.బుధవారం శంకరపట్నం మండలం మక్త గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పౌరహక్కుల దినోత్సవం అనగా భూమిపై నివసించే ప్రజలందరూ సమనహక్కు కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారి భూ సంబంధిత సమస్యలపై అదికారులకు వివరించగా సాధ్యాసాధలపై అధికారులు గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి రాధా, మండల పరిషత్ సూపరింటెండెంట్ రాఘవేంద్ర రెడ్డి, ఏఎస్ఐ సుధాకర్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గరిగే ప్రభాకర్, మండల అధ్యక్షుడు ఎల్కపల్లి సుధీర్, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ అంబులెన్స్ కారు ఢీ ముగ్గురికి గాయాలు



**శంకరపట్నం,అక్టోబర్ 30( మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ప్రైవేటు అంబులెన్స్ కారు ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం శంషాబాద్ బస్టాండ్ వద్ద ప్రైవేట్ అంబులెన్స్ మరియు కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న గోదావరిఖనికి చెందిన మెరుగు శ్రీకాంత్(35) అతని స్నేహితుడు బొలగం చెందన్ (26) వీరిద్దరూ కరీంనగర్ నుండి హుజురాబాద్ వైపు వెళ్తుండగా హుజురాబాద్ వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ ఢీకొనడంతో మెరుగు శ్రీకాంత్ తలకు గాయాలు అవ్వగా చందన్ అనే యువకునికి చాతిలో తీవ్రంగా దెబ్బలు తాకాయి, అక్కడున్న స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి, పైలట్ కాజా ఖలీల్ ఉల్లా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులని ప్రథమ చికిత్స అందిస్తూ అమ్మ ఆస్పత్రికి తరలించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



**శాయంపేట మనవార్త (అక్టోబరు 30)** శాయంపేట మండల కేంద్రానికి చెందిన మారెపల్లి వజ్రమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్(బుజ్జన్న) మృతురాలి భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మారపెల్లి కట్టయ్య, సీనియర్ నాయకులు బాసని మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన వాగ్దేవి జూనియర్ కళాశాల యజమాన్యం



**మహబూబ్ నగర్. అక్టోబర్ 30 (మన వార్త ప్రతినిధి ) :** పాలమూరు యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటుకు కృషి చేసి మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చుటకు నిరంతరం కృషి చేస్తున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాలమూరు యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల మరియు లా కళాశాల మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయం అని, ఎన్నో సంవత్సరాలుగా పాలమూరు ప్రజల ఆకాంక్ష నెరవేరిందని వారు ఎమ్మెల్యే గారి తెలియజేశారు. కార్యక్రమంలో వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్ రెడ్డి, యజమాన్యం కోట్ల శివకుమార్ రాఘవేంద్రరావు, నాగేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబాన్ని పరామర్శించిన కొత్తగూడెం ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30 ( మన వార్తా ప్రతినిధి)** మాజీ మంత్రి వర్యులు కరీంనగర్ ఎంఎల్ఏ గంగులకమలకర్ మాతృ మూర్తి గంగుల నరసమ్మ ఇటీవలే స్వర్గస్తులైనరని తెలిసి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారితో పాటు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి,సిపిఐ నాయకులు పైడిపల్లి రాజు,విద్యార్థి సంఘం నాయకులు హరీష్ పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ...



**దుండిగల్, అక్టోబర్ 30,( మన వార్త ప్రతినిధి రాజు)** గండిమైసమ్మలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ కార్యకర్తలు విజయోత్సవ సంబరాల జరుపుకున్నారు.

విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించినందుకుగాను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు మరియు ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాల మేరకు గండిమైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన విజయోత్సవ సంబరాలలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పాల్గొని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . అనంతరం మిఠాయిలను తినిపించుకుంటూ సంబురాలు నిర్వహించుకున్నారు.ఈ సంధర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలు పేద ప్రజలను మరింత పేదరికంలోకి నెట్టకుండా ఉండాలే కానీ ప్రజలు ఎటు పోతే మాకేంటనేలా ఉండకూడదన్నారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనల్లో భాగంగా దాదాపు 18,500 కోట్ల భారాన్ని ప్రజలపై మోపమంటూ విద్యుత్ నియంత్రణ మండలికి సిఫారసు చేయడం హేయమైన చర్య అని అన్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ ఈ సిఫారసులను ప్రజాభిప్రాయ సేకరణలో తీవ్రంగా వ్యతిరేకించిందని, సామాన్యుడిపై మోయలేని భారాన్ని మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులను బిజెపి పార్టీ ఏ రోజు కూడా వ్యతిరేకించలేదని, పేద ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బౌరంపేట్ పీఏసీఎస్ ఛైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట కార్పొరేటర్లు సుజాత, బాలాజీ నాయక్, దుండిగల్ వైస్ చైర్మన్ పద్మారావు, డివిజన్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30 (మన వార్తా ప్రతినిధి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. వచ్చే నెల 6 నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలోని తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల సాటిస్టికల్ ఆఫీసర్స్, మండల ప్రత్యేక అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లకు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరించాలని అన్నారు ప్రజల యొక్క జీవనస్థితి మరియు ఇతర పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ సర్వే చేపడుతుందన్నారు. దీని ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలను గుర్తించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ సర్వేలో ప్రజల నుండి తీసుకోవలసిన వివరాలు, ఇతర అంశాలపై ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు అవగాహన ఉండాలనిఅన్నారు. సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లోని అన్ని కుటుంబాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ లో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాలన్నారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్య, ఇంటి నెంబరు, ఇంటి యజమాని, పేరు, రేషన్ కార్డ్ , ఆధార్ కార్డ్ తదితర వివరాలు ఫారంలో నమోదు చేయాలన్నారు. ఎంటర్ చేసిన డేటాను ఎట్టి పరిస్థితుల్లో ఎవరితో పంచుకోకూడదని సిబ్బంది కి ఆదేశించారు. సర్వే సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.

## కిష్టంపేట లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**(చందుర్తి మండలం అక్టోబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో బుధవారం నలుగురు లబ్ధిదారులకు లక్ష కు పైగా విలువైన సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు కిష్టంపేట, బండపల్లి మాజీ ఎంపిటిసి మొకానపెల్లి మంజుల దేవరాజు,మాట్లాడుతూ,అనారోగ్యాల పాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటి దని, నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరవేస్తుందని వ్యాఖ్యానించారు . నియోజవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రమాదాలకు గురైన, అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చేరిన స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వాలని విన్నవించారు. నియోజకవర్గ ప్రజల క్షేమమే తమకు ధైర్యం అని చెప్పుకొచ్చారు.లబ్ధిదారులు దారులు వుగిలే అమ్మాయి, లింగపెల్లి సునీత, మ్యాదరి రమ్య,సిందే అమూల్య ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మరియు, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోమటిరెడ్డి సత్తి రెడ్డి .బాణాల గంగారెడ్డి.మాజీ ఉప సర్పంచులు వుగిలే శ్రీనివాస్. భూమాండ్ల కొమురయ్య. కాంగ్రెస్ మండల బిసి సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి రంజిత్.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దోళ్ల శ్రీనివాస్ .నాయకులు.బాణాల లక్ష్మారెడ్డి. మ్యాదరి లచ్చయ్య.చిగుర్ల మల్లేశం. భైరగోని గోపి. పిట్టల రవి.కొమ్ము పోషయ్య.మర్రి కింది రాములు గడ్డం రమేష్. గంగుల పర్శరాములు. చిలివేణి రవి. కరీం. పిట్టల రవి.రాజమధు.మొకానపెల్లి సంజీవ్.వుగిలే నాగేశం. లింగంపల్లి శ్రీను.మ్యాదరి రాములు.పోతుగంటి రఘుపతి.తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**–ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు**



**కరీంనగర్ అక్టోబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** ఇంటింటా దీపాలు వెలిగించుకొని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ దీపావళి అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. గురువారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆనంద దీపావళి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.హిందూ సంస్కృతిలో దీపావళి విజయానికి ప్రతీకగా ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటామని, మన జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. సంకల్పం, చైతన్యంతో ముందుకు సాగేందుకు దీపావళి పండుగ స్పూర్తినిస్తుందని తెలిపారు. బాణసంచా కాల్చేటప్పుడు ప్రజలంతా తగిన జాగ్రత్తలు పాటించాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. హిందువులు జరుపుకునే పండుగల్లో అతి ముఖ్యమైన పండుగ దీపావళి అని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని ప్రజలంతా ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. దీపావళి పండుగ ప్రజలందరి ఇండ్లలో కొంగొత్త వెలుగులు నింపాలని రాజేందర్ రావు పేర్కొన్నారు.

## కడ్తాల్ తాసిల్దార్ ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**అక్టోబర్ 30 మన వార్తా ప్రతినిధి**
కడ్తాల్ మండల తహసిల్దార్ ముంతాజ్ ను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శాలువా కప్పి సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో కడ్తాల్ మండల కేంద్రంలో పూర్తైన నూతన భవనంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఎమ్మార్వో ను ముంతాజ్ ను శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ కడ్తాల్ మండల కేంద్రానికి నూతన తాసిల్దార్ కార్యాలయం కోసం తాను ఎంతగానో శ్రమించి అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ సహకారంతో నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. మొత్తానికి కడ్తాల్ మండల కేంద్రంలో నూతన ఎమ్మార్వో ఆఫీస్ ప్రారంభమైనందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలికోట భారతమ్మ నరసింహా గౌడ్ పాండు భిక్య తదితరులున్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మిల్లుల్లో ధాన్యం దించుకోవాలి

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**



ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మిల్లుల్లో ధాన్యం దించుకొని రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లుల బాధ్యులతో బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు వివరించారు. అనంతరం రైస్ మిల్లర్ల అంశాలపై చర్చించారు.తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, బ్యాంక్ గ్యారంటీ, టెస్ట్ మిల్లింగ్, బియ్యం అందించే గడువు పెంచాలని, గన్ని బ్యాగుల సమస్య పరిష్కరించాలని రైస్ మిల్లర్లు కోరారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రైతుల సౌకర్యార్థం జిల్లాలో ఇప్పటిదాకా 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. ఇంకా అవసరం మేరకు మరిన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు రైస్ మిల్లర్లు సహకరించి, ధాన్యం తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు తమ దృష్టికి తీసుకువచ్చిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. రైతుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని రైస్ మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతి చేసుకొని సహకరించాలని కోరారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంతలక్ష్మి,జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, డిప్యూటీ తహసీల్దార్లు (సిఎస్) మరియు రా, బాయిల్డ్ రైస్ మిల్లుల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీడి మల్లేష్ సన్మానం..

**జమ్మికుంట, అక్టోబర్ 30( మన వార్త ప్రతినిధి):**



జీడి మల్లేష్ ను బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ కుమార్ అభినందించారు.జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్ కరీంనగర్ జిల్లాలో అత్యధిక బిజెపి సభ్యత్వాలు చేపించడం పట్ల బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ జరిగిన బిజెపి సమావేశంలో జీడి మల్లేష్ ను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. జమ్మికుంట పట్టణంలోని 39 బూత్ లల్లో సుమారు 11 వేల సభ్యత్వాలు చేపించినట్టు జీడి మలేష్ తెలిపారు. పెద్ద ఎత్తున సభ్యత్వం కావడానికి నాతోపాటు బీజేపీ పట్టణ కమిటీ,బూత్ అధ్యక్షుల సమిష్టి కృషి అని తెలిపారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం కారణంగానే ప్రజలు పెద్దయెత్తున, స్వచ్ఛందంగా సభ్యత్వాలు తీసుకున్నారని తెలిపారు.

## అమెరికాలోని లాస్ వేగాస్ లోనిర్వహించిన ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్



**అక్టోబర్ 30 మన వార్త ప్రతినిధి.**
తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్నటాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్లో తెలంగాణ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లక్ష్యాల సాధన, స్మార్ట్ గవర్నెన్స్ కోసం తెలంగాణప్రభుత్వంరూపొందిస్తున్న ప్రణాళికల అమలు,ఎఐ ఇన్నొవేషన్ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ ను మార్చాలన్న తెలంగాణ ప్రజా ప్రభుత్వ ఆశయం,తెలంగాణ రాష్ట్రంలో పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ సిస్టమ్, డిజిటల్ గవర్నెన్స్ మెరుగుదల,ఈ-గవర్నెన్స్ కార్యకమాలు,స్కిల్ డెవలప్మెంట్, యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ లక్ష్యాలు గురించి వివిధ కంపెనీల ప్రతినిధులతో చర్చించి, వారి నిబద్ధత, శ్రద్ధ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ఉపయోగపడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని కోరారు.

## తనుగుల గ్రామంలో వైద్య శిబిరం..



**జమ్మికుంట, అక్టోబర్ 30( మన వార్త ప్రతినిధి ):**జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తనుగుల గ్రామములో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేశారు .ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నామునాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. గ్రామమస్తులకి మలేరియా, డెంగీ మరియు చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అసంక్ర మిత వ్యాధులు మధుమేహం, రక్తపోటు వ్యాధుల గురించి అవగహన కల్పించి, అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు.అంతేగాకుండా వారికి ఆహార అలవాట్లు, వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించిన్నారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే కార్యక్రమము చేపట్టి దోమల లార్వా లను నిర్మూలించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ సదానందం, కుసుమకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏ ఎన్ ఎం మణెమ్మ, సంపూర్ణ, పుష్పలత ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలు,వార్డులు సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలి



**వేములవాడ అక్టోబర్ 31 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని,దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజిబుల్ పోలీసింగ్ పై దృష్టిసారించాలని,విలేజ్ పోలీస్ అధికారులు స్టేషన్ పరిధిలోని గ్రామాలు,వార్డులు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని,పెండింగ్లో ఉన్న కేసులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి తెలుసుకొని,పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసిన జిల్లా ఎస్పీ.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5అమలు చేసిన తీరు,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకుని,రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ.అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరచు గ్రామాలు, వార్డులు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ లు ఏర్పాటు చేయాలని, గంజాయి కిట్ల సహాయంతో అనుమానిత వ్యక్తులకు టెస్ట్ లు నిర్వహించాలని,జిల్లాలో గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చెపడుతున్నామని,గంజాయి కి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి లేదా, డయల్100 కి సమాచారం అందించాలన్నారు.అధికారులకు,సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు.ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,పట్టణ సి.ఐ వీరప్రసాద్, ఎస్.ఐ లు రమేష్, రాజు, సిబ్బంది ఉన్నారు.

## నవంబర్ 1న కరీంనగర్ కు బీసీ కమిషన్ బృందం రాక

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 1న కరీంనగర్ కు విచ్చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజన్న సిరిసిల్ల మరియు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి నవంబర్ 1న కరీంనగర్ కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు.అభిప్రాయాలు , సలహాలు, సూచనలు, తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా ఎవరైనను సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ఆరోగ్య అవగాహన కల్పించాలి పరీక్షలు నిర్వహించాలి



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
జిల్లాలోని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు, ఎయిడ్స్, టీబీ, కుష్టు తదితర కేసులపై క్షుణ్ణంగా చర్చించారు. జిల్లాలో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి? వారికి ఎలాంటి వైద్య సేవలు, మందులు అందిస్తున్నారో ఆరా తీశారు. ఎయిడ్స్, టీబీ, కుష్టు నిర్ధారణకు కావాల్సిన కిట్లు, మందుల పై ఆరా తీశారు. జిల్లాలో మొత్తం టీబీ కేసులు 831, ఎయిడ్స్ కేసులు 550, కుష్టు కేసులు 14 ఉన్నాయని కలెక్టర్ దృష్టికి జిల్లా వైద్య అధికారి వసంత రావు తీసుకెళ్లారు.కేసులు ఎక్కడ నమోదు అవుతున్నాయి? కారణాలు ఏమిటి? నియంత్రణకు ఏమి చర్యలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా సమీక్ష నిర్వహించి, పురోగతి తెలుసుకోవాలని జిల్లా వైద్య అధికారిని కలెక్టర్ ఆదేశించారు. సాంస్కృతిక కళాకారులతో విద్యాలయాలు, రద్దీ ప్రాంతాలు, జాతర ప్రదేశాల్లో ఎయిడ్స్, టీబీ, కుష్టు వ్యాప్తి, డ్రగ్స్ వాడడంతోహా కలిగే ఇబ్బందులు, వ్యాధులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ దవాఖాన, ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు.ఇక్కడ జిల్లా వైద్య అధికారి వసంత రావు, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓలు రాజగోపాల్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## టి డబ్ల్యూ జేఎఫ్ యూనియన్ కు అయిత రాధాకృష్ణకు ఎలాంటి సంబంధం లేదు..

**- టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్.**

**జమ్మికుంట అక్టోబర్ 30( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్ అయిత రాధాకృష్ణకు టిడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని ఒక ప్రకటన విడుదల చేశారు. అయిత రాధాకృష్ణ అనే వ్యక్తి సంఘం పేరు చెప్పి ఎలాంటి కార్యక్రమాలకు పాల్పడినా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) బాధ్యత వహించదని పేర్కొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**అక్టోబర్30బీహన్మకొండ, నడికుడ(మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)**
నడికూడ మండలంలోని వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (%ూాజూ% కమలాపూర్) వారి ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో ఈరోజు ఉదయము 10 గంటలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం కెటాయించిన సెంటర్లో మాత్రమే విక్రయించాలి అలాంటప్పుడే ప్రభుత్వం ఇచ్చే సన్నరకాలకు ?500/- రూపాయల బోనస్ వర్తిస్తుంది. దలారులకు విక్రయించి మోసపోకూడదు అని తెలియపరిచారు.ఇట్టి కార్యక్రమానికి పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శ్రీ దాసరి బిక్షపతి గారు మరియు డైరెక్టర్ బద్దిపడగ శ్రీలత-తిరుపతి రెడ్డి, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యార రఘు, సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవిందర్,సీనియర్ నాయకులు ఎరుకల అంజిరెడ్డి, పెండ్యాల విక్రం రెడ్డి, చెరుకుపల్లి రామచంద్రారెడ్డి, చెరుకుపల్లి సమ్మిరెడ్డి, చెరుకుపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, పాక పోచయ్య, ఆకుల రాజు, ఎరుకల అనంతరెడ్డి, గునిగంటి సదానందం, కారోబార్ వంగ రవీందర్, గ్రామ రైతులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, చెరుకుపల్లి రామిరెడ్డి, చిప్ప రాజేందర్, పెగడసమ్మయ్య, సెంటర్ ఇన్చార్జీలు పెండ్యాల మహేందర్ రెడ్డి, పెగడ ఓం ప్రకాష్, ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా శీలం అశోక్..




**జమ్మికుంట, అక్టోబర్ 30( మన వార్త ప్రతినిధి):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శిగా మోత్కులగూడెం గ్రామానికి చెందిన శీలం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బాసిర సంపత్ రావు, జక్కుల రమేష్, యాదవ్, రావుల ఓదెలు, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, గడ్డం శోభన్, బైరం సమ్మయ్య, కన్నం సదానందం, చల్ల కుమార్, క్రాంతి, రామస్వామి, జి రాజకుమారి, దాసరి మొగిలిలతో పాటు మరో ఇద్దరిని కో ఆప్షన్ సభ్యులుగా మహాసభలో ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ ప్రతినిధులకు, నాయకులకు విప్లవ జేజేలు తెలియజేశారు. రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించుకుంటామని అన్నారు. మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

## ప్రజల అందరూ మెచ్చిన ,ప్రజల పక్షాన ఉండే ఏకైక పార్టీ మన బి ఆర్ స్ పార్టీ



**హసన్ పర్తి అక్టోబర్ 30(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** 66వ డివిజన్ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో బి ఆర్ స్ మండల పార్టీ అధ్యక్షులు డా.బండి రజిని కుమార్ మరియు 66వడివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపు పై ఫలించిన బిఆర్ఎస్ పార్టీ పోరాటానికి ఫలితంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రజలపై 18500 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలు వేయాలని చూడడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేయడం దానికి ప్రభుత్వం దిగివచ్చి చార్జీల పెంపును రద్దు చేయడం జరిగింది. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలపై ఏనాడు కూడా మాట్లాడడం జరగలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు వ్యవధిలోనే ప్రజలను అనేక రకాలుగా మభ్యపెడుతూ హింసించడం జరుగుతుందని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజు అతి తొందరలోనే ఉందని తెలియజేశారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో కందుకూరి చంద్రమోహన్, వల్లాల యాదగిరి, కొండ బిక్షపతి , ఇమ్మడి రాజేందర్, గిన్నారపు రవీందర్, జన్ను కిషన్,ఆరెపల్లి శ్రావణ్,సీతంపేట మాజీ సర్పంచ్ శరత్ కుమార్, పి ఏ సి స్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కుమారస్వామి, సారయ్య, రవీందర్, మరియు బిళ్ళ రాజు తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# అంతా నాఇష్టం అధిక ఫీజులు వసులు చేస్తా....



**హసన్ పర్తి అక్టోబర్ 30(మనవార్తప్రతినిధి):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని ఎర్రగట్టు' రోడ్డులో ఉన్న ప్రవేట్ విద్యాసంస్థ ఇష్టను సారంగా వ్యవహరిస్తుంది విద్య ప్రమాణాలు పాటించకుండా వారికి నచ్చిన విధంగా వ్యవహరిస్తున్నారు స్కూల్లో విద్యార్థులకు కనీస అవసరాలు కూడా లేకుండా నడుపుతు, అధిక ఫీజులు వసూలు చేస్తా, విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ ప్లేగ్రౌండ్, విద్యార్థులకు కూర్చోడానికి ఫర్నిచర్ బెంచులు కూడా లేవు ఫీజులు మాత్రం వారికి తోచినంత తీసుకుంటూ విద్యా ప్రమాణాలను పాటించడం లేదు. 200 పై చిలుకు విద్యార్థులు వున్నా పాఠశాలలో ఆరు బాత్రూంలో ఉండటం ఎంతవరకు సమంజసం ఆ స్కూలు యజమాన్యాన్ని అడిగితే అడగడానికి మీరెవరు అంతా మా ఇష్టం మీకు అవసరం లేదు అనవసరమైన పదాలు వాడుతున్నాడు మన మాజీ ప్రధాని చాచా నెహ్రూ గారు అన్న మాట బావి బాలలే రేపటి పౌరులు అన్న నెహ్రూ గారి మాటలు గాలికి వదిలేస్తూ విద్యా సంస్థను నడుపుతున్నారు ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారు అని యజమాన్యాన్ని ప్రశ్నించగా వారు మండల విద్యాధికారితో మాట్లాడుకుంటా అని అంటున్న పాఠశాల యజమాని.పూర్తి వివరాలు ఎక్స్క్లూజివ్ సోమవారం అనగా 04-11-2024 రోజున.

# అప్రమత్తంగా ఉండాలి..



**జమ్మికుంట, అక్టోబర్ 30( మన వార్త ప్రతినిధి):** ప్రయాణం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ వరంగంటి రవి ప్రయాణీకులకు సూచించారు.దీపావళి పండగ సందర్భంగా జమ్మికుంట బస్టాండ్ ప్రయాణికులతో రద్దీగా మారింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ బస్టాండ్ ను పరిశీలించారు.అపరిచితులతో మాట్లాడవద్దని, బస్సు ఎక్కేటప్పుడు,దిగేటప్పుడు, ఆభరణాలు, వస్తువులు, పరుసులను జాగ్రత్తగా చూసుకోవాలని,అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దన్నారు. సిఐ తో పాటు పోలిస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తాం..



**-వేములవాడలో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు..**

**వేములవాడ, అక్టోబర్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,కేటీఆర్ , వారి పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై సుమారు రూ. 18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాన్ని ఆపినందుకు,వేములవాడ రాజన్న ఆలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బుధవారం రోజున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ,రామతీర్థపు రాజు,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య,మండల పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, నరాల శేఖర్, కొండ కనకయ్య,సిరిగిరి చందు, జోగిని శంకర్, కుమ్మరి శ్రీనివాస్, నీలం శేఖర్, గోలి మహేష్, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచులు గోపు పర్శరాం,సుమన్,తిరుపతి,దేవరాజు, వెంకట్ రెడ్డి,ప్రదీప్, కె%శీ%డ గంగాధర్,మహేందర్, పిట్టల వెంకటేశం,మాజీ ఎంపీటీసీ అంజన్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి,మహేష్,లిక్కిడి మహేందర్,హరీష్, విజయ్ యాదవ్,శ్రీనివాస్,రాము, రామ చంద్రం, వెంకన్న ,శివ,పర్వేజ్,బాబా తదితరులు పాల్గొన్నారు.

# రైతు కల్లాల కోసం రైతుల ఇక్కట్లు




**అక్టోబర్ 30 (మనవార్త ప్రతినిధి కంటే స్వామి)** వరి ధాన్యం అరబోయటనికి సరైన స్థలం బిట్ లేకపోవడంతో దాదాపు 400ల మంది రైతులు బిట్ ఏర్పాటు కోసం ఫారెస్ట్ చెట్లను తొలగించిన సంఘటన రుద్రంగి లో చోటు చేసుకుంది నాగరం చెరువు కాలువకు వెళ్లే ప్రాంతంలో ఉన్న నీలగిరి చెట్ల సమీపంలోని ఫారెస్ట్ చెట్లను 400ల మంది రైతులు నారికివేశారు.ఈ విషయం తెలుసుకున్న



ఫారెస్ట్ అధికారులు అలాగే పోలీసులు అధికారులు ఫారెస్ట్ వద్దకు చేరుకొని రైతులకు నచ్చజెప్పి చెట్ల నరికివేతను ఆపేల చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.ఇంతపెద్ద గ్రామంలో ధాన్యం అరబోయటనికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు.ఏదైతే రైతులు చెట్లను తొలగించి చదును చేశారో అట్టి స్థలాన్ని ధాన్యం సేకరణ కోసం కొనుగోలు కేంద్రంగా ఏర్పాటు చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను రైతులు కోరుతున్నారు.

# వేసవిలో 'మాస్ జాతర'....



రవితేజ 75వ చిత్రానికి 'మాస్ జాతర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు.మే 9న ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం టైటిల్‌ను ప్రకటించడంతో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో జాతర సందడి నడుమ తుపాకీ పట్టుకొని నడిచి వస్తున్నారు రవితేజ. టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నామని, వినోదానికి పెద్దపీట వేశామని దర్శకుడు తెలిపారు. అభిమానులకు విందుభోజనంగా ఈ సినిమా ఉంటుందని, రవితేజ అభిమానులు కోరుకునే అన్ని అంశాలుంటాయని చిత్రబృందం తెలిపింది. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు.